మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

సోమవారం 14 అక్టోబరు 2024 పేజీలు 8

# జోగులాంబ తెప్పోత్సవం కమనీయం

- తుంగభద్రకు నది దశవిధ హారతులు ఇచ్చిన అర్చకులు
- తెప్పోత్సవంకు వేలాదిగా తరలివచ్చిన భక్తజనం
- తెప్పోత్సవంలో పాల్గొన్న డిజిపి, ఎమ్మెల్యే విజయుడు



**ఆలంపూర్ మేజర్ న్యూస్:** తుంగభద్ర నదీతీరంలో విద్యుద్దీపాల వెలుగులు బోటులో కొలువుదీరిన దేవతామూర్తులు చుట్టూ తరలివచ్చిన భక్తజనం నడుమ జోగులాంబ తెప్పోత్సవం కనులపండువగా సాగింది జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ పుణ్యక్షేత్రంలో తొమ్మిది రోజులుగా కొనసాగిన దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు విజయదశమితో విజయవంతంగా ముగిసాయి తుంగభద్రనదిలో నిర్వహించిన తెప్పోత్సవాన్ని వీక్షించేందుకు వేలాది మంది భక్తులు తరలిరావడంతో తుంగభద్ర పుష్కరఘాట్ భక్తులతో పులకరించింది తెలంగాణలోని ఏకైక శక్తిపీఠమైన జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ లోని శ్రీ జోగులాంబ ,బాల బ్రహ్మేశ్వర స్వామి ఆది దంపతుల తెప్పోత్సవం అంగరంగ వైభవంగా రంగురంగుల విద్యుత్ దీపాలంకరణలతో వేలాది మంది భక్తులు వీక్షిస్తుండగా తుంగభద్రా నదిలో జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి హంస వాహనంలో విహరిస్తూ జరిగిన తెప్పోత్సవం కన్నుల పండుగగా జరిగింది. దసరా సందర్భంగా అలంపూరు ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. తెలంగాణ రాష్ట్ర డిజిపి జితేందర్ కుటుంబ సమేతంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పల్లకి సేవ కార్యక్రమంలో డిజిపి జితేందర్ ఎమ్మెల్యే విజయుడు కలెక్టర్ సంతోష్ పాల్గొన్నారు. దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు తొమ్మిది రోజులపాటు అమ్మవారు రోజుకో రూపంలో భక్తులకు దర్శనమిస్తూ నవరాత్రి బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించారు. విజయదశమి సందర్భంగా. ఈ సందర్భంగా రాష్ట్ర నలుమూలల నుండే కాక సుదూర ప్రాంతాల నుండి చుట్టుపక్కల గ్రామాల నుండి వేలాదిమంది భక్తులు వచ్చి జోగులాంబ,బాల బ్రహ్మేశ్వర స్వామి ఆది దంపతుల తెప్పోత్సవ వైభవాన్ని తిలకించి తరించిపోయారు. ం తుంగభద్ర పుష్కర ఘాటును తపించిన భక్తుల సందడి... అష్టాదశ శక్తి పీఠాలలో ఐదవ శక్తిపీఠమైన శ్రీ జోగులాంబ దేవి దక్షిణ కాశీగా పిలవబడే బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలలో శనివారం రోజు దేవీ నవరాత్రి ఉత్సవాలలో చివరి రోజు జోగులాంబ దేవి అమ్మవారి బాల బ్రహ్మేశ్వర స్వామి విగ్రహాలను తుంగభద్రా నదిలోని హంస వాహన సేవలో అటు ఇటు తిప్పుతుండగా హంస వాహన సేవకు విద్యుత్ దీపాల అలంకరణను అంగరంగ వైభవంగా ఆలయ అధికారులు ఏర్పాటు చేయడంతో తుంగభద్ర నది పక్కన ఉన్న పుష్కర ఘాటు నందు వేలాది మంది భక్తులు పాల్గొని హంస వాహన సేవలో అమ్మవారిని స్వామివారిని నదిలో ఊరేగింపు చేస్తుండగా భక్తులు కనువిందుగా చూస్తూ అమ్మవారిని స్వామివారిని మొక్కుతూ తమ కోరికలు నెరవేర్చాల అని స్వామివారిని అమ్మవారిని భక్తులు కోరుకోవడంతో ఆ పుణ్యక్షేత్రం అంతా భక్తులతో కిటకిటలాడాయి. తెలంగాణ ఆంధ్రప్రదేశ్ కర్ణాటక మహారాష్ట్ర నుండి వచ్చిన భక్తులతో కాక వివిధ సుధూర ప్రాంతాల నుండి వచ్చిన వేలాదిమంది భక్తులతో పుష్కర ఘాటు అంత కిటకిట లాడింది. దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా తొమ్మిది రోజులపాటు అమ్మవారు వివిధ రూపాలలో ప్రతిరోజు రాత్రి భక్తులకు దర్శనమిచ్చి భక్తుల పూజలను అందుకున్నారు. పాలకమండలి మరియు దేవాదాయ శాఖ అధికారులు అర్చకులు సమన్వయంతో తొమ్మిది రోజులపాటు అంగరంగ వైభవంగా కొనసాగిన దేవీ నవరాత్రి ఉత్సవాలను ఎలాంటి ఇబ్బందులు లేకుండా భక్తులకు అన్ని విధాల ఏర్పాట్లు చేసి అమ్మవారి స్వామి వారి దర్శనము భక్తులకు అందే విధంగా కృషి చేశారు.



**- తెప్పోత్సవంలో పాల్గొన్న డీజీపీ కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యే :** దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా చివరి రోజు తుంగభద్ర నదిలో ఏర్పాటుచేసిన తిప్పోత్సవంలో అమ్మవారి స్వామి వారి లను నదిలో ఊరేగింపు కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర డిజిపి జితేందర్ జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు ప్రత్యేకంగా పాల్గొన్నారు. రాష్ట్ర డిజిపి జితేందర్ కుటుంబ సమేతంగా చివరి రోజు తిప్పోత్సవంలో పాల్గొని ముందుగా బాల బ్రహ్మేశ్వర స్వామి జోగులాంబ దేవి అమ్మవారి ఆలయాలలో ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి స్వామివారి ఉత్సవ విగ్రహాలను పల్లకి సేవలో రాష్ట్ర డిజిపి జితేందర్ ఎమ్మెల్యే విజయుడు కలెక్టర్ బి ఎం సంతోష్ లు ఊరేగింపుగా హంస వాహన సేవలలో పాల్గొనేందుకు ఉత్సవ విగ్రహాలను భుజాలపై మోసుకుంటూ తుంగభద్ర నదికి తీసుకువెళ్లారు. ఆలయ అర్చకులు వేదమంత్రాలతో అమ్మవారి స్వామివారి ఉత్సవ విగ్రహాలను తుంగభద్రా నదిలో ఏర్పాటుచేసిన హంస వాహన సేవలో ఉంచారు. తుంగభద్ర నదికి ఆలయ ప్రధాన అర్చకులు దశ విదహారతులను ఇస్తున్న సమయంలో పుష్కర ఘాటు నందు పాల్గొన్న వేలాది మంది భక్తులు ఒక్కసారిగా హారతులను మొక్కుతూ తాము అనుకున్న కోరికలు నెరవేర్చాలని భక్తులు అమ్మవారి స్వామివారిని కోరుకున్నారు. చివరి రోజు హంస వాహన సేవలో అమ్మవారి స్వామివారి ఉత్సవ విగ్రహాలను నదిలో ఊరేగింపు చేస్తుండగా ఆలయ పాలకమండలి చైర్మన్ కొంకల నాగేశ్వర్ రెడ్డి పాలక మండలి సభ్యులు దేవాదాయ శాఖ అధికారులు మున్సిపల్ కౌన్సిలర్లు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో దేవీ నవరాత్రి ఉత్సవాలను విజయవంతం చేశారు.

# ముఖ్యమంత్రి రాకతో మురిసిన కొండారెడ్డిపల్లి

- దసరా పండగను స్వగ్రామంలో జరుపుకొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు
- బతుకమ్మలు, బోనాలు,గజమాల,పూలవర్షంతో ముఖ్యమంత్రికి స్వాగతం



**వంగూర్ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్? రెడ్డి దసరా పండగను ఆయన స్వగ్రామమైన నాగర్?కర్నూల్? జిల్లా వంగూర్? మండలం కొండారెడ్డిపల్లిలో ఆనందోత్సాహాల మధ్య జరుపుకొన్నారు. ఈ సందర్భంగా శనివారం ప్రత్యేక హెలీకాప్టర్?లో తన స్వగ్రామమైన కొండారెడ్డిపల్లికి చేరుకున్న ఆయన ముందుగా ఓపెన్?టాప్? జీపులో అందరినీ పలకరిస్తూ ఉండగా రంగురంగుల బతుకమ్మలతో గజమాలతో, పూలవర్షం కురిపిస్తూ గ్రామస్తులు, అధికారులు, ప్రజాప్రతినిధులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్?రెడ్డి ఓపెన్?టాప్? జీప్? దిగి అందరినీ పలకరిస్తూ ముందుకు కదిలారు. రాష్ట్ర ముఖ్యమంత్రి హోదాలో మొట్టమొదటిసారిగా స్వగ్రామానికి రావడంతో గ్రామస్తులు ఆనందోత్సాహాలతో ఉప్పొంగిపోయారు. గ్రామంలో ఏర్పాటు చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాలు రూ.45 లక్షలతో నూతనంగా నిర్మించిన ప్రాథమిక పశు వైద్యశాల, రూ.58 లక్షలతో నిర్మించిన బీసీ కమ్యూనిటీ హాల్, రూ.55 లక్షలతో అత్యాధునికంగా నిర్మించిన యాదయ్య స్మారక గ్రంథాలయ భవనాన్ని, రూ .72లక్షల తో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన పిదప ఆవరణలో మామిడి మొక్కను నాటారు. దీంతోపాటు కొండారెడ్డిపల్లి గ్రామంలో భూగర్భ మురుగు నీటి పైప్?లైన్? నిర్మాణం, మురుగునీటి శుద్ధి కేంద్రం, అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.18 కోట్ల రూపాయలతో చేపట్టనున్న పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే గ్రామంలో రూ. 64 లక్షలతో అత్యాధునిక ప్రయాణ ప్రాంగణ నిర్మాణం, ప్రధాన రహదారి మీదుగా విద్యుత్తు దీపాలంకరణ పనులకు, రూ.32 లక్షలతో నిర్మించే చిల్డ్రన్?పార్కు, బహిరంగ వ్యాయామశాల నిర్మాణాలకు ముఖ్యమంత్రి రేవంత్?రెడ్డి శంకుస్థాపనలు చేశారు. అనంతరం గ్రామంలోని హనుమాన్? ఆలయంకు చేరుకున్న ముఖ్యమంత్రికి పూర్ణకుంభంతో పూజారులు స్వాగతం పలకగా సీఎం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్?రెడ్డి దసరా పండగ సందర్భంగా సాయంత్రం గ్రామశివారులోని జమ్మి చెట్టు దగ్గరికి చేరుకొని పూజలు నిర్వహించి అందరికీ దసరా శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి హోదాలో మొదటిసారి దసరా పండగను స్వగ్రామం కొండారెడ్డిపల్లిలో జరుపుకొనేందుకు ముఖ్యమంత్రి విచ్చేసిన నేపథ్యంలో సంబంధిత శాఖల అధికారులు తగిన జాగ్రత్తలు వహించి ఏర్పాట్లు చేశారు. సీఎం పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతి భద్రతల విషయంలో పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్?రెడ్డి వెంట నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, అచ్చంపేట శాసనసభ్యులు చిక్కుడు వంశీకృష్ణ, కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కెవిఎన్ రెడ్డి స్థానిక ప్రతినిధులు, నాయకులు, అధికారులు తదితరులు ఉన్నారు.



# ఘనంగా దసరా ఉత్సవాలు

- భావితరాలకు సందేశం అందాలి - ఎమ్మెల్యే
- చెడుపై మంచి విజేయమే దసరా - ఎంపి




**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** విజయ దశిమి సందర్భంగా శనివారం జిల్లా కేంద్రంలో ఘనంగా సదరా ఉత్సవాలు జరిగాయి. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక బాలుర జూనియర్ కళాశాల మైదానంలో రావణ దహనం కార్యక్రమం నిర్వహించారు. రామం మందిర్ చౌరస్తా నుండి పట్టణ ప్రధాన కూడలి గుండా భక్తులు శోభా యాత్రలు నిర్వహించారు. క్లాక్‌టవర్ వద్ద స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి శోభా యాత్రకు స్వాగతం పలికారు. అనంతరం బాలుర జూనియర్ కళాశాల మైదానంలో జరిగిన ప్రధాన కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డితో పాటు ఎంపి డికె అరుణ ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఒక చక్కటి వాతావరణంలో పండుగను నిర్వహించుకోవడం సంతోషం అన్నారు. చెడుపై మంచి విజయాన్ని దసరాగా గుర్తించడం జరుగుతుందని భావితరాలకు ఈ సందేశం అందాలని పిలుపునిచ్చారు. మనలో అవలక్షణాలను అధిగమించి మనసును శుద్ధి చేసుకోవాలి. మనసులో ఉన్న అవలక్షణాలని జయించినప్పుడే నిజమైన దసరా పండుగ అని ఆయన అన్నారు. కక్షల తోటి, పగల తోటి, ప్రతీకారాల తోటి వచ్చేది ఏమీ లేదని, మన శరీరం దహించడం తప్ప ఏమీ రాదని, కాబట్టి ప్రేమ, ఆప్యాయత, అనురాగం, సమానత్వం తోటి మనం హాయిగా జీవించగలమని స్పష్టం చేశారు. ఇంతటి గొప్ప సందేశం దసరా రోజు వస్తుంది కాబట్టి, భావితరాలకు అందించాలనే సంకల్పం తోటి పెద్దలు ఇలాంటి గొప్ప కార్యక్రమానికి అంకురాపన చేసి ఉత్సవాలు జరిపించి ఈ ఉత్సవాలు ద్వారా ప్రజలందరికీ, భావితరాలకు దసరా విశిష్టత అందిస్తున్నారని ఆయన చెప్పారు.



**ఎంపి డికె అరుణ మాట్లాడుతూ :** ప్రతి సంవత్సరం ఎంతో ఉత్సవంగా దసరా వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. చెడుపై మంచి విజయాన్ని పెద్దలు దసరాగా గుర్తించారు అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, టి పిసిసి ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, దసరా ఉత్సవ కమిటీ అధ్యక్షులు డాక్టర్ మురళీధర్ రావు, చంద్రయ్య, ధ్వజధారి అచ్చుగట్ల అంజయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, కె.ఎస్ రవికుమార్, సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, సిజె బెనహర్, మాల్యాద్రి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
సోమవారం
14 అక్టోబరు 2024

## ఆలయాలను దర్శించుకున్న ఐజి, ఎమ్మెల్యే





**అలంపూర్ మేజర్ న్యూస్:** అష్టదశ శక్తి పీఠాలలో ఐదవ శక్తిపీఠమైన శ్రీ జోగులాంబ దేవి బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను ఆదివారం రోజు తెలంగాణ రాష్ట్ర ఐజి జ్యోతి బుద్ధ ప్రకాష్ కుటుంబ సమేతంగా, ఆలంపూర్ ఎమ్మెల్యే విజయుడు ఆలయాలలో ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు వీరికి ఆలయ అర్చకులు పూర్వకమంతో స్వాగతం పలికారు. బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయంలో అభిషేకాలు జోగులాంబ దేవి అమ్మవారి ఆలయంలో కుంకుమార్చన పూజలు చేశారు. అనంతరం వీరికి ఆలయ అర్చకులు ఆలయాల విశిష్టతల గురించి వివరించారు. మీరు వెంట అలంపూర్ ఎస్సై. వెంకటస్వామి తదితరులు ఉన్నారు.

## ఘనంగా ప్రపంచ పాస్టర్స్ దినోత్సవము



**చిన్నచింతకుంట మేజర్ న్యూస్ :** చిన్న చింతకుంట మండల కేంద్రంలోని ఎంబి సీయోను చర్చ్ లో ఆదివారం ప్రపంచ పాస్టర్స్ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి చిన్న చింతకుంట,అమరచింత, మక్తల్ ఫీల్డ్ పాస్టర్లు హాజరైనారు.ఈ సందర్భంగా రెవ.జి.మోషే రెవ.ఎస్.ఎస్. రాజులు రెవ. సి ఎ.జెర్మియా పాస్టర్లను శాలువా కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎం బి డి ఓ సెక్రెటరీ ఎస్.శేఖర్ మాట్లాడుతూ సేవకుడా నీ భాగ్య మెంత గొప్పదని సేవ చేయు నీ బ్రతుకు ధన్య మైనది దేవుని పిలుపునకు లోబడి ప్రభు పరిచర్య ప్రారంభించి నిత్యం దేవుని రాజ్య సువార్త విస్తరణకు విశేష కృషి చేస్తూ అనేకులను ప్రభువు వైపు నడిపిస్తూ నిత్య జీవ వారసులుగా తీర్చి దిద్దుతూ మన కొరకు మన కుటుంబ క్షేమం కోసం మన సంఘం కొరకు ప్రార్థిస్తూన్న మన ప్రియతమ దైవ జనులందరికి హృదయ పూర్వక ప్రపంచ పాస్టర్స్ దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక సంఘా ట్రాజరర్ సి.సుదర్శన్,జి.అబ్రహం,పాస్టర్లు రెవరెండ్ సువార్త రాజు, యేసు కుమార్,సుధాకర్,పరంజ్యోతి,సుమన్, నెహెమియా, బాబు,జయానంద్,జస్టిన్, ఏలీయా, సుధాకర్,దేవ సహాయం, కొండన్న, సత్యా నందం, ప్రవీణ్, దావీదు తదితరులు పాల్గొన్నారు.

## చొక్కంపేటలో ఘనంగా దసరా వేడుకలు ..
## గ్రామ ప్రజల్లో జోష్ నింపిన అభిమన్యుడు..



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** రాజాపూర్ మండలం చోక్కంపేట్ గ్రామంలో శనివారం నిర్వహించిన దసరా ఉత్సవాల్లో బీఆర్ఎస్ యువనేత చించోడు అభిమన్యు రెడ్డి గ్రామస్తుల్లో జోష్ ని నింపారని చెప్పవచ్చు. సాయంత్రం వేళలో నిర్వహించిన శమీ పూజలో పాల్గొన్న యువనేత అభిమన్యు రెడ్డి జమ్మి చెట్టుకి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జమ్మి ఒక్కరికి ఒక్కరు పెట్టుకుని ఆలయ్ బాలయ్ తీసుకుని దసరా పండగ జరుపుకున్నారు. ఈ దసరా ఉత్సవాల్లో అభిమన్యు రెడ్డి తో పాటు గ్రామ మాజీ సర్పంచ్ మంచాల కృష్ణయ్య, మాజీ ఎంపీటీసీ లక్ష్మయ్య, కుత్నేపల్లి సర్పంచ్ సేవ్యానాయక్, ఉప సర్పంచ్ నీలమ్మ, వార్డు మెంబెర్స్ వన్నె రాజు, మంచాల నర్సింహులు, బోయ రాజు, కో ఆప్షన్ అజీమోద్దీన్, వెంకటేష్, గ్రామ పెద్దలు, వివిధ పార్టీల నాయకులు, యువకులు, మహిళలు, చిన్నారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ కోసం పని చేస్తూ ఆదర్శంగా నిలిచిన అమరుడు జిఎం సాయిబాబా
### ఐ ఎఫ్ టి యు జిల్లా కోశాధికారి. కె.గణేష్

**చిన్న చింతకుంట మేజర్ న్యూస్ :** డిల్లీ సెంట్రల్ యూనివర్సిటి ప్రొపెసర్ జి ఎన్. సాయిబాబా గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధ పడుతూ అక్టోంబర్ 12న హైదరాబాద్ నిమ్స్ లో చికిత్స పొందుతు తుది శ్వాస విడిచిన జి యన్ సాయిబాబా 90%అంగవైకల్యంతో చక్రాల కుర్చీలో కూర్చొని పాఠాలు బోధిస్తే విద్యార్థులు చైతన్యం అయి విద్యార్థుల హక్కులకై ప్రజా హక్కులకై ఎక్కడ పోరాడుతారో అని రాజ్యం ఏ విచారణ లేకుండానే దశబ్దం కాలం పాటు నాలుగు గోడల మధ్య పాసిస్ట్ బీజేపీ ప్రభుత్వం నిర్భంధించిందనీ సైన్యం మంది బలంతో రాజ్యం రెంకాలేస్తుంటే 90%అంగవైకల్యంతో ఉన్న చక్రాల కూర్చిలో కూర్చొని రాజ్యమును కదిలించిన దికర స్వరం అని ప్రొపెసర్ జి యన్.సాయిబాబా అన్నారు.పాసిస్టు మతోన్మాద బీజేపీ ప్రభుత్వం అంగవైకల్యం ఉన్న ప్రో.. సాయిబాబ ను నాగపూర్ జైల్లో దశబ్ది కాలం పాటు నిర్భంధించిన మోకావోణీ ధైర్యంతో ఎంతో మంది విప్లవ పార్టీలో పని చేస్తున్న శ్రేణులందరికి ఆదర్శగా నిలబడిన అమరుడు సాయిబాబ కు సిపిఐ(యం ఎల్)మాస్ లైన్ ప్రజాపంథా పార్టీగా,భారత కార్మిక సంఘాల సంఖ్య ఐఎఫ్టియు విప్లవ జోహార్లు నివాళ్లు అర్పిస్తున్నామన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ బొల్లు గట్టు ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు

**- కన్నుల విందుగా స్వామివారి ఊరేగింపు**





**ఎర్రవల్లి మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండల కేంద్రంలోని అతి పురాతనమైన ప్రసిద్ధిగాంచిన శ్రీ బొల్లు గట్టు ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు ప్రతి సంవత్సరం దసరా పండగ కు తొమ్మిది రోజుల ముందు నుంచి బ్రహ్మోత్సవాలు మొదలవుతాయి ఇక్కడ ముఖ్యంగా చెప్పుకోదగ్గ విషయం ఏమిటంటే గ్రామంలో నాటి నుండి నేటి వరకు రెండు కిలోమీటర్ల మేర స్వామి వారి ఊరేగింపు కార్యక్రమం ఉంటుంది ఎర్రవల్లి గ్రామం నుండి పదవ బెటాలియంలోని బొల్లు గట్టు దగ్గర వరకు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో శోభయాత్ర వెంట వస్తూ ఉంటారు నేటికీ ఈ ఎర్రవల్లి గ్రామస్తులు శోభయాత్ర వృషభ రాజులతో కూడిన బండ్లనే ఉపయోగిస్తారు ఇదే ప్రత్యేకత కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారం శ్రీ బొల్లు గట్టు ఆంజనేయస్వామి శోభయాత్రను గ్రామంలోని పురవీధుల గుండా ఊరేగిస్తారు ఊరేగింపు సమయంలో చిన్నారులు కోలంటాలు నృత్య ప్రదర్శనలు చిన్నారులు వేషధారణ భక్తితో కూడిన భజన పాటలు భక్తులను ఎంతో ఉల్లాసానికి గురిచేస్తాయి. దసరా పండుగకు ముందు రోజు అఖండ భజన పోటీలు నిర్వహిస్తారు ఈ పోటీలలో చుట్టుపక్కల ప్రాంతాలతో పాటు కర్ణాటక పక్కన ఉన్న ఆంధ్రప్రదేశ్ గ్రామాల నుంచి భజన భక్తాదులు పెద్ద సంఖ్యలో పాల్గొంటారు భజన పోటీలు రాత్రి ఏడు గంటల నుండి ఉదయం ఏడు గంటల వరకు జరుగుతాయి. ముఖ్యంగా చెప్పుకునే విషయం శోభయాత్ర ప్రారంభం అయిన దగ్గర నుండి ముగిసే వరకు మహిళలు శోభయాత్రకు ముందు పురాబాయి నీళ్లను మహిళలు బిందెలతో పోసుకుంటూ పోవడం ప్రత్యేకత శోభయాత్ర ముగిశాక గుడి దగ్గరికి రాగానే పురాతనమైన ఆండాలో బెల్లం బువ్వ నైవేద్యంగా పెట్టి గ్రామంలోని ప్రతి ఇంటికి పంచడం విశేషం ఈ తొమ్మిది రోజులు దీపాల కాంతులతో గ్రామం మొత్తం కాంతితో వెలిగిపోతుంది నేటికీ శ్రీ బొల్లు గట్టు వీరాంజనేయ స్వామి కోరిన కోరికలు తీర్చే స్వామిగా విరాజిల్లుతున్నాడు ఈ ఉత్సవాలకి గ్రామంలోని పెద్దలు హనుమాన్ యూత్ సభ్యులు ప్రతి ఒక్కరూ కృషి చేస్తారు.

# నేడు కలెక్టరేట్ లో దిశ సమావేశం..



**- హాజరుకానున్న నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి, - ప్రజావాణి రద్దు - జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురభి**

**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి అధ్యక్షతన సోమవారం వనపర్తి ఐ.డి.ఓ.సి సమావేశ మందిరంలో దిశా సమావేశం ఉన్నందున అధికారులు అందరూ దిశా సమావేశానికి హాజరవుతారు. అందువల్ల సోమవారం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురభి ఆదివారం ప్రకటనలో తెలిపారు. వ్యయ ప్రయాసలకోర్చి ప్రజలు ఎవరు ప్రజావాణి దరఖాస్తులు తీసుకొని రావద్దని కలక్టర్ విజ్ఞప్తి చేశారు.

## బజ్జీల బండి నడుపుతున్న మహిళపై నూనె చల్లి హత్యాయత్నం



**- ఖండించిన ప్రజాసంఘాల , దళిత సంఘాల నాయకులు**
**- తక్షణమే డీఎస్పీ చర్య తీసుకోకపోతే మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఎస్పీ కార్యాలయాన్ని ముట్టడికైన వెనకబోము**
**- ప్రజా సంఘం నాయకుడు ఎంఎస్పి జిల్లా నాయకుడు ఐజ.రాజు మాదిగ**

**ఐజ.మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా మానవపాడు మండలం చిన్న పోతులపాడు గ్రామంలో గత గురువారం రోజున ప్రశాంతమ్మ అలియాస్ ఎస్తేరమ్మ (27) భర్త రామకృష్ణ అనే మహిళ ఆమె ఇంటి దగ్గర బజ్జీల బండి పెట్టుకొని బజ్జీలు చేయుచుండగా ఆమె ఇంటి పక్కనే ఉన్న చాకలి యుగంధర్, చాకలి సత్తి, అరుణమ్మ లు బజ్జీల బండి దగ్గరకు వచ్చి అక్కడ బజ్జీలు ఎందుకు అమ్ముతున్నావని వాదోపవాదులకు దిగి గొడవ పెట్టుకుని సరసలా తాగుతున్న బజ్జీల వేడి నూనెను ఆమెపై పోసి దాడి చేశారు. వెంటనే తల్లడిల్లుతున్న ఆమెను స్థానికులు గమనించి కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతుంది. ఈ సంఘటనపై మానవపాడు ఎస్సై చంద్రకాంత్ దాడి చేసిన వ్యక్తులపై ఎలాంటి చర్య తీసుకోవడం లేదని కావాలనే కేసులు బక్కదవ పట్టిస్తున్నారని బాధితురాలు బంధువులు వాపోయారు, దాడి చేసిన ముగ్గురు వ్యక్తులను కచ్చితంగా శిక్షించి బాధితురాలకు న్యాయం జరిగే వరకూ ఎంతటి చర్యకైనా వెనకబోమని ప్రజాసంఘాల నాయకులు తెగేసి చెబుతున్నారు. **దాడిని ఖండించిన ఎంఎస్పి జిల్లా కన్వీనర్ రాజు మాదిగ :** జోగులాంబ గద్వాల జిల్లాలో రోజురోజుకు దళితులపై దాడులు పెరిగిపోతున్న డిఎస్పీ కానీ పోలీసు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ప్రాణాపాస్థితిలో ఉన్న బాధితులను పరామర్శించిన అనంతరం ఎంఎస్పి ఐజ ఇన్చార్జి రాజు మాదిగ అన్నారు. అనంతరం మాట్లాడుతూ జిల్లాలో జరుగుతున్న ఎస్సీ, ఎస్టీ కేసులపై డిఎస్పి నిర్లక్ష్య ధోరణిగా ఉంటున్నారని ఇలాగే కొనసాగిస్తే త్వరలోనే ఎస్పీ కార్యాలయాన్ని మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ని ఆహ్వానించి ముట్టడిస్తామని అన్నారు. ఇప్పటికైనా పోలీస్ అధికారులు స్పందించి నిందులపై పైన చర్య తీసుకుంటే బాగుంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు పల్లెపాడు మస్తాన్ మాదిగ , జల్లాపురం శ్రీను మాదిగ, రాష్ట్ర దళిత జర్నలిస్ట్ సంఘము సలహాదారుడు రంజిత్ కుమార్, బిజ్వారం జర్నలిస్ట్ తిరుమలేష్, గోనుపాడు భాస్కర్ తో పాటు తదితరులు ఉన్నారు.

# స్పెషల్ బస్సుల పేరిట ప్రయాణికులపై ఆర్టీసీ వడ్డన



**- దసరా పండుగ ఆసరా చేసుకుని దోపిడే ధ్యేయంగా ఆర్టిసి అంటూ స్థానిక నాయకుల ఆరోపణ..?**

**- డి ఎం ను నిలదేసిన బిజెపి జిల్లా అధికార ప్రతినిధి రఘువీర్ యాదవ్.**

**నారాయణపేట మేజర్ న్యూస్:** దసరా సెలవుల్లో ఆర్టీసీ యాజమాన్యం ప్రయాణికులపై 50 శాతం అధికంగా చార్జీలు వసూలు చేస్తూ ప్రయాణికులపై భారం మోపారు. ఇట్టి చార్జీలను ఈనెల 1వ తేదీ నుండి ప్రారంభించినట్లు ప్రజలకు ప్రయాణికులకు విధితమే, అయినప్పటికీ ఆర్టీసీ యాజమాన్యం ఒక హిందూ పండగలకే అధికంగా చార్జీలు వసూలు చేయడం దారుణమని, ప్రయాణికుల తరపున ఆదివారం నాడు ఆర్టీసీ బస్టాండ్ లో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి రఘువీర్ యాదవ్, విశ్వహిందూ పరిషత్ మాజీ అధ్యక్షుడు మేల్గిరి కాంబ్లే, నగర ఉత్సవ కమిటీ కార్యదర్శి మురళి బట్టడ్ , పతాంజలి యోగ సమితి కన్వీనర్ రాజేష్ లాహోటి, నారాయణ తదితరులు ప్రయాణికుల తరపున డిపో మేనేజర్ ను నిలదీశారు. ఆర్టీసీలో సర్వీస్ బస్సులు ఉన్నప్పటికీ వాటిని సరైన వేళల్లో నడిపించకుండా, గంటల తరబడి బస్సులను ప్లాట్ ఫారం మీదకి పంపించకపోవడం, అలాగే వాటి స్థానాల్లో సర్వీస్ బస్సులకే స్పెషల్ బస్సులుగా స్టిక్కర్లు అతికించి అధిక చార్జీలు వసూలు చేస్తూ ప్రజలను, ప్రయాణికులను లూటీ చేస్తున్నారని ఆరోపిస్తూ ఆందోళన వ్యక్తం చేశారు. నారాయణపేట నుండి హైదరాబాద్ కు వెళ్లే ప్రయాణికులకు ఒక్కరికి 230 రూపాయల ఛార్జ్ సర్వీస్ బస్సులో ఉండగా, అలాంటిది స్పెషల్ బస్సుల్లో 350 రూపాయలు వసూలు చేయడం ఏంటని ప్రశ్నించారు. ఉదయము 9 గంటల పది నిమిషాల నుండి 11 వరకు వెళ్లవలసిన బస్సుల సమయ సూచిక లేకపోవడం, అదే విధంగా మధ్యాహ్నం రెండున్నర నుండి 4 గంటల వరకు వెళ్లవలసిన ఎంట్రీలు లేకపోవడాన్ని పట్టా నాయకులు గమనించి ఆందోళనకు దిగారు. అట్టి సమయ సూచిక బుక్ లో సర్వీస్ బస్సులు వెళ్లవలసిన సమయంలో స్పెషల్ బస్సులను పంపించి ఆర్టీసీ లబ్ధి పొందిందని ప్రయాణికుల నడ్డి విరిచిందని ఇట్టి విషయాన్ని ఆర్టీసీ డిఎం లావణ్య దృష్టికి తీసుకువెళ్లారు. అదే సమయంలో సర్వీస్ బస్సు వెళ్లవలసిన ప్లాట్ఫామ్ మీద స్పెషల్ బస్సు ఉండడాన్ని వారు గమనించి డిపో మేనేజర్ ని ప్రశ్నించగా అప్పటికప్పుడే ఆ బస్సును వెనక్కి మళ్లించి, సర్వీస్ బస్సును పంపించడం జరిగిందనీ అన్నారు. ప్రజల తరపున ప్రశ్నిస్తే గాని స్పందించని అధికారులు ఉన్నారంటూ నాయకులు ఎద్దేవా చేశారు. డిపోలో ఉన్న సర్వీస్ బస్సులను సరైన వేళలలో పంపిస్తే ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందికర పరిణామాలు లేవన్న విషయాన్ని గమనించిన నాయకులు డిఎం లావణ్య దృష్టికి తీసుకువెళ్లారు. సర్వీస్ బస్సులు అయిపోగా ఇంకా ప్రయాణికులు వేచి ఉంటే అప్పుడు స్పెషల్ బస్సులను వేసి ప్రయాణికులను తరలించే బాధ్యత చేపట్టాలని, ఇట్టి కార్యక్రమంలో జిల్లా బిజెపి అధికార ప్రతినిధి రఘువీర్ యాదవ్, మురళి బట్టడ్, రాజేష్ లాహోటి, భగత్ రామ్, మేల్ గిరి కాంబ్లే, రామచంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు. దసరా పండుగ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా బస్టాండ్ ల దగ్గర ఏర్పడిన రద్దీని క్లియర్ చేయాలని ఉద్దేశంతో ఒత్తిడి ఉంటే ఏర్పాటు చేయాల్సిన స్పెషల్ బస్సుల గురించి 50% ఎక్స్ట్రా టికెట్ అమౌంట్ తో బస్సులు నడపాలని జీవోను అడ్డం పెట్టుకొని జిల్లా కేంద్రంలో బస్టాండ్ లో షెడ్యూల్ బస్సులను కండక్టర్లు లేరు డ్రైవర్లు లేరు అనే సాకుతో వాటిని మూలన పెట్టి స్పెషల్ బస్సులు అంటూ ఒక పోస్టర్ తగలేసి తిరుగు ప్రయాణం ప్రయానికి ప్రయాణానికి సిద్ధమైన ప్రయాణికుల జేబులకు చిల్లులు వేస్తున్నారు. మధ్యాహ్నం ఒకటి గంటల నుండి బస్టాండ్ నుండి నడవాల్సిన షెడ్యూల్ బస్సులను మూలకు పడేసి వాటి స్థానంలో స్పెషల్ బస్సులను నడిపిన వైనాన్ని అడ్డుకున్న పరివార్ సంస్థల సభ్యుల విజ్ఞాపనను డీఎంఆర్ఐ మరియు ఆర్ఎం లు పక్కనపెట్టి తమ బాదుడును యధావిధిగా కొనసాగించిన విధానాన్ని పూర్తిగా ఖండిస్తున్నామని అన్నారు.

## వెంకటేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని... అనాధ ఆశ్రమంలో అన్నదానం...



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** బీఆర్ఎస్ పార్టీ రాజాపూర్ మండల యూత్ వింగ్ అధ్యక్షులు బంగారి వెంకటేష్ జన్మదినం సందర్భంగా ఆదివారం జడ్చర్ల పట్టణ శివారులోని శ్రీ సత్యేశ్వర అనాధ ఆశ్రమంలో రాష్ట్ర ఉప సర్పంచ్ ల సంఘం ప్రధాన కార్యదర్శి రాజు నాయక్ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బంగారు వెంకటేష్ జన్మదిన మహోత్సవాన్ని పురస్కరించుకొని ఆశ్రమంలోని అనాధలకు అన్నదానా కార్యక్రమం ఏర్పాటు చేయడం పట్ల ఆశ్రమ నిర్వాహకులు బంగారు వెంకటేష్ తో పాటు అన్నదానం ఏర్పాటు చేసిన యువకులను అభినందించారు. ఆశ్రమంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ వింగ్ నాయకులు పాతబజార్ శివ, మ్లకేష్ యాదవ్, పురుషోత్తం, విష్ణు, నరేష్, అనిల్ కుమార్ శ్రీకాంత్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దసరా పండుగ వేడుకలు



**వంగూరు మేజర్ న్యూస్ :** విజయానికి ప్రతీకైనా విజయదశమిని పురస్కరించుకొని దసరా వేడుకలను మండల ప్రజలు శనివారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయంలో గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అనాదిగా వస్తున్న సంప్రదాయ ప్రకారం మేళతాళాలతో ఊరి శివారులోని శ్రీ రామలింగేశ్వర ఆలయం వద్ద ఉన్న జమ్మి చెట్టు దగ్గరికి చేరుకొని వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య జమ్మి చెట్టుకు శమీ పూజలు నిర్వహించారు. అనంతరం జమ్మి ఆకులను ఇచ్చి పుచ్చుకుంటూ గ్రామస్తులు పరస్పరం దసరా పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్నారు. దీంతోపాటు పాల పిట్టను దర్శనం చేసుకున్నారు. అనంతరం శివాలయం తో పాటు శ్రీ ఆంజనేయ స్వామి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి శ్రీ గెల్వ లాంబ మాత ఆలయాలలో జమ్మఆకులను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

## బతుకమ్మ సంబరాలు



**అలంపూర్ మేజర్ న్యూస్:** పట్టణ కేంద్రంలోని అలంపూర్ మున్సిపాలిటీ పరిధిలో ఒకటవ వార్డులోని కౌన్సిలర్ పుష్పలత ఆధ్వర్యంలో అంబేద్కర్ కాలనీలో బతుకమ్మ సంబరాలను మహిళలతో పెద్ద ఎత్తున చేపట్టారు. కాలనీలో పిల్లాపాపలతో మహిళలు బతుకమ్మ పూలను ప్రత్యేకంగా అలంకరించి బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. అంబేద్కర్ కాలనీలో బతుకమ్మ వేడుకలను మహిళలు సంబరాలు చేసుకుంటూ నృత్యాలు చేస్తూ బతుకమ్మ పాటలు పాడుతూ గొబ్బిళ్ళు పెట్టారు. ప్రతి సంవత్సరం అంబేద్కర్ కాలనీలో కౌన్సిలర్ పుష్పలత ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. అంబేద్కర్ కాలనీ నుండి మహిళలు తలపై బతుకమ్మ లను పెట్టుకుని ఊరేగింపుగా తీసుకువెళ్లి తుంగభద్రా నదిలోని పుష్కర ఘాటు నందు వేడుకలను నిర్వహించి తుంగభద్ర నదిలో బతుకమ్మ పూలను నదిలో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు రాజన్న ,బలగం రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఆలయానికి నిధులు మంజూరు చేయించండి

### - టిడిపి నాయకులు సుధాకర్ గౌడ్



**ఐజ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా ఐజలోని శ్రీశ్రీశ్రీ కట్టకింద తిమ్మప్ప స్వామి( వెంకటేశ్వర స్వా మి) దేవస్థానమునకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ టిడిపి ఎమ్మెల్యే బక్కనీ నరసింహులు శనివారం మొక్కులు తీర్చుకోవడం జరిగింది. అంతకుముందు టిడిపి మాజీ ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు ఒక్కరు నర్సింలు స్వామివారికి అమ్మవారికి పట్టు వస్త్రాలను అందజేశారు . ఆలయ అర్చకులు బక్కని నరసింహులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి అమ్మవారికి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2012 సంవత్సరంలో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వస్తున్నా మీకోసం పాదయాత్రలో భాగంగా ఐజ కట్ట కింద తిమ్మప్ప స్వామి దేవస్థానమునకు రావడం జరిగిందన్నారు. అందులో భాగంగా నారా చంద్రబాబు నాయుడు ఈ దేవస్థానమునకు తిరుమల తిరుపతి దేవస్థానం నుండి 35 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయడం జరిగింది. అయినను అది సంపూర్తిగా కాలేదన్నారు. కావున మరొక 50 లక్షలు నిధులు మంజూరు చేసి దేవాలయ పునర్ నిర్మాణం కొరకు సంపూర్ణ సహకారం అందించగలరని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారాచంద్రబాబు నాయుడు ని ,టిడిపి మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు కోరారు. వందల సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ దేవస్థానం అనేక భక్తుల సందర్శనతో అభివృద్ధి స్థానంలో ముందున్నది కావున ఇట్టి ఆలయానికి నిధులు మంజూరు చేసి, దేవాలయ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. అనంతరం జోగులాంబ గద్వాల జిల్లా బిజెపి అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి బక్కని నరసింహులు కత్తి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సుధాకర్ గౌడ్, దేవస్థానం కమిటీ సభ్యులు మేకల శ్రీను, పాగుంట నర్సింహులు,తెలుగు నర్సింహులు, షెడ్రేకు, భీమన్న, శేఖర్ ఆలయ ధర్మకర్తలు పూజారులు మొదలగు వారు పాల్గొన్నారు.

## మహిళపై దాడి చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలి

- అటెంప్ట్ మర్డర్ 307 సెక్షన్ కేసు నమోదు చేయాలి
- కులం పేరుతో దూషించిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి
- నిందితులను ఇంతవరకు ఎందుకు అరెస్టు చేయలేదు
- ఎమ్మార్పీఎస్ తాలూకా ఇన్చార్జి జయరాజు



**అలంపూర్ మేజర్ న్యూస్:** అటెంప్ట్ మర్డర్ 307 సెక్షన్ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్ తాలూకా ఇన్చార్జి జయరాజు ,కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మల్తకల్, తెలంగాణ ఉద్యమ నాయకుడు దుబ్బన్న, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కొర్రిపాడు మధు ,పోలీసులను డిమాండ్ చేశారు. ఒక దళిత మహిళపై ముగ్గురు వ్యక్తులు కాలుతున్న నూనెను ఒంటిపై పోసి నిర్లక్ష్యంగా మహిళను కులం పేరుతో దూషించిన వ్యక్తులను పోలీసులు తూతూ మంత్రంగా కేసును కట్టి నిందితులపై ఎలాంటి శాఖ పరమైన చర్యలు తీసుకోకపోవడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. నేటి సమాజంలో మహిళలపై ఎంతో మర్యాదతో నడుచుకుంటున్న సమాజంలో సాక్షాత్తు పోలీసులే మహిళలకు మర్యాదనిచ్చి తగు గౌరం పిచ్చి పుచ్చుకునే విధంగా ప్రచారం చేస్తున్నారు కానీ ఒక దళిత మహిళలపై అగ్రకులాల వారు కాలుతున్న మంచి నూనెను ఒంటిపై పోసి సమాజంలో మహిళలు తలదించుకునే విధంగా చేసిన వ్యక్తులపై ఇంతవరకు శాఖపరమైన చర్యలను పోలీసులు ఎందుకు తీసుకోలేదని తాలూక ఎంఆర్పిఎస్ అధ్యక్షులు జయరాజు పోలీస్ శాఖను ప్రశ్నించారు. బాధితురాలి పట్ల మానవపాడు పోలీస్ స్టేషన్ ముందు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రాత్రి ధర్నా చేపట్టడం జరిగిందని కానీ నిందితులు యదేచ్చగా బయట తిరుగుతున్నారని నిందితులపై కఠినమైన చర్యలు పోలీసు వ్యవస్థ ఎందుకు తీసుకోలేదని అన్నారు. కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితురాలు ప్రశాంతమ్మ అలియాస్( ఎస్తేరమ్మ) దగ్గరకు పోలీసులు వెళ్లి ఆమె యొక్క వాంగ్మూలం ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. దాడి చేసిన ముగ్గురు వ్యక్తులను కఠినంగా శిక్షించి బాధితురాలికి న్యాయం జరిగే వరకు వెనక్కి తగ్గేది లేదని ఎమ్మార్పీఎస్ తాలూకా ఇన్చార్జి జయరాజు అన్నారు. ఒక దళిత మహిళపై కాలుతున్న నూనెను పోసిన చాకలి యుగంధర్, చాకలి సత్తి ,అరుణములపై, వెంటనే శాఖపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీని కోరారు. జోగులాంబ గద్వాల జిల్లాలోని దళితులపై దాడులు రోజురోజుకు ఎక్కువవుతున్నాయని పోలీసులు దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని కానీ దళితులపై దళిత మహిళలపై జరుగుతున్న ఇలాంటి దాడులను ఎమ్మార్పీఎస్ సహించేది లేదని ప్రశాంతమ్మకు న్యాయం జరగకపోతే ఎంఆర్పిఎస్ నాయకుడు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టడం జరుగుతుందని అన్నారు. వెంటనే జిల్లా ఎస్పీ విచారణ చేపట్టి దళిత మహిళపై దాడి చేసిన ముగ్గురు వ్యక్తులపై కఠినమైన చర్యలు తీసుకొని ఆ మహిళకు న్యాయం చేసే విధంగా కృషి చేయాలని కోరారు.

## మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహద పడతాయి



**ఎర్రవల్లి మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా యక్తపూర్ వై కే బి ఎల్ క్రికెట్ టోర్నమెంట్ ఆటల పోటీలలో ఏరవల్లి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సోమనాద్రి పోతురాజు ఆదివారం ఏక్తాపూర్ గ్రామంలో ఉన్న క్రీడా మైదానం లో ప్రారంభించారు. ముందుగా ప్రాంగణంలో ఉన్న క్రీడాకారులతో గౌరవ వందనం స్వీకరించి అనంతరం వారితో కలిసి ఉల్లాసంగా ఆటలపోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించిమాట్లాడుతూక్రీడలు ఆడడం వల్ల శారీరక, మానసిక ధృడత్వం కలుగుతుందన్నారు. అలాగే ఈ క్రీడలు ఆడటం వల్ల శారీరక ధృడత్వం పెరిగి క్రీడా నైపుణ్యం, ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగ అవకాశాలు కూడా మెరు గవుతాయని సూచించారు. ఆటల పోటీలు అంటేనే ఒకరు గెలుపు, ఒకరు ఓటమి అని, ఎవరూ కూడా వ్యక్తిగతంగా తీసుకొని గొడవలు పడకుండా ఫ్రెండ్లీగా మంచి వాతావరణం కలిగి ఉండాలని తెలిపారు. ఓటమి చెందిన వారు మళ్లీ నిర్వహించే ఆటలపోటీలలో ఎలా గెలవాలి అనే ప్రణాళిక మాత్రమే సిద్ధం చేసుకోవాలని సూచించారు. అనంతరం ఇరు జట్ల క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిరాజ్ మీరాజ్ , ఇ.తిమ్మప్ప గౌడ్, కె.బీచుపల్లి,జాకీర్ పాషా, ఏ.విశ్వనాథ్ , బీ.ఆంజనేయులు , కడపలో పాల్గొన్నారు.

## రాజాపూర్ లో అంబరాన్నంటిన దసరా సంబరాలు..

### - అమ్మవారి చీర కైవసం చేసుకున్న ఉడిత్యాల సంతోష్



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** రాజాపూర్ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో శనివారం విజయదశమి పర్వదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. మండల కేంద్రంలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం నుంచి స్థానిక ఆగస్త్య పాఠశాల సమీపంలో ఏర్పాటు చేసిన జమ్మి చెట్టు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఒకరికి ఒకరు జమ్మిపెట్టుకొని దసరా పర్వదిన శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం ఆలయం ముందు తొమ్మిది రోజులపాటు ప్రత్యేక పూజలు అందుకున్న అమ్మవారి చీరను వేలంలో మండల కేంద్రానికి చెందిన ఉడిత్యాల సంతోష్ 6,200కు దక్కించుకున్నారు. అమ్మవారి చీరను కైవసం చేసుకున్న సంతోష్ ను ఆలయ నిర్వాహకులు, గ్రామ పెద్దలు అభినందించారు. అనంతరం అమ్మవారి ముందు మండల కేంద్రానికి చెందిన మహిళలు నిర్వహించిన కోలాటాలు, భక్తి పాటలు పలువురిని ఆకట్టుకున్నాయి.

## దసరా ఉత్సవాలలో లడ్డులా వితరణ...



**కోస్గి మేజర్ న్యూస్:** విజయదశమి ఉత్సవాలను పురస్కరించుకుని లడ్డులా వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు.శనివారం పట్టణంలోని రాంలీల మైదానంలో జరిగిన దసరా ఉత్సవాలలో 2002-2003 మానస ఉన్నత పాఠశాలకు చెందిన 10వ తరగతికి బ్యాచ్ యువకులు దుర్గామాత పూజల అనంతరం లడ్డులను పంచిపెట్టారు.దసరా ఉత్సవాలలో మొదటిసారి పట్టణ వాసులకు అమ్మవారి ప్రత్యేక లడ్డును తయారు చేసి పట్టణ వాసులకు వితరణ చేశారు.ఈసందర్భంగా పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో మన్నె నరేష్ యాదవ్, నాగులపల్లి నర్సింలు, బండా అరుణ్ కుమార్, గోపాల్, మొగులప్ప, అరుణ్ కుమార్ ,మల్లికార్జున్, జ్ఞానేశ్వర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దసరా ఉత్సవాలు...



**కోస్గి మేజర్ న్యూస్::** దేవి నవరాత్రి ఉత్సవాల అనంతరం దసరా పండుగను ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. శనివారం దసరా ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని రామ్ లీలా మైదానంలో హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాటు చేశారు. పండగ ఉత్సవాలలో పట్టణంలోని ప్రధాన వీధుల నుండి శమీ(జమ్మి) వృక్షాలతో ఊరేగింపుగా వచ్చి ఉత్సవాలను పాలుపంచు కుంటారు. ప్రధాన వక్తల సందేశ అనంతరం జమ్మి వృక్షాలకు పూజలు నిర్వహించి రావణ దహన కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ కోడిగంటి అన్నపూర్ణ రావణ దహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ చెడుపై మంచిని గెలవడమే విజయదశమి ఉద్దేశమని అన్నారు. నవరాత్రులతో అమ్మవారి పూజాలలో ఎంతో శక్తి కొలువై ఉంటుందని అన్నారు. అనంతరం రావణ దహన కార్యక్రమం తర్వాత ప్రతి ఒక్కరూ జమ్మిని పంచుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. దసరా ఉత్సవాలకు పట్టణంతోపాటు సమీప గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## కోస్గి మున్సిపల్ కమిషనర్ గా నాగరాజు...



**కోస్గి మేజర్ న్యూస్:** కోసి పట్టణ పురపాలక సంఘం నూతన కమిషనర్ గా నాగరాజు బాధ్యతలను స్వీకరించారు. ఆదివారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ శశిధర్ ఆయనకు బాధ్యతలను అప్పగించారు. సుమారు 18 నెలల పాటు శశిధర్ కోస్గి పురపాలక సంఘం కమిషనర్ గా బాధ్యతను నిర్వర్తించిన ఆయనను ప్రభుత్వం ఆత్మకూర్ పురపాలక సంఘం కమిషనర్ గా నియమించడంతో అదే పట్టణం కొనసాగుతున్న నాగరాజును కోస్గి మున్సిపల్ కమిషనర్ గా నియమించారు. ఈ సందర్భంగా ఆయన ఆదివారం బాధ్యతలు చేపట్టిన అనంతరం పట్టణ అభివృద్ధికి తన వంతు ప్రజలకు అందుబాటులో ఉంటూ తన వంతు సేవలను నిర్వర్తిస్తానని తెలిపారు.అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ కోడిగంటి అన్నపూర్ణ నూతన కమిషనర్ కు శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా ముగిసిన విజయ దశమి పండుగ



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** విజయదశమి దసరా పండుగ సందర్భంగా బాపనపల్లి గ్రామంలో జమ్మిచెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం రావణాసురుడి దహన కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక శాంతినగర్ యూత్ దుర్గామాత కమిటీ బొబ్బలి అంజి డి శ్రీనివాస్ నీలి నారాయణ సిబి హనుమంతు నీలి శశిధర్ డి అంజప్ప ముఖ్య నాయకులుమాట్లాడుతూ, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నాని అన్నారు. అందరితో హేలయ్ భలయ్ తీసుకుంటూ పండగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# తెలంగాణ అంటేనే గుర్తొచ్చేది బతుకమ్మ పండుగ

**- అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు**

**- యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ రాథోడ్**



**లింగాల, మేజర్ న్యూస్:** తెలంగాణ అంటేనే గుర్తొచ్చే బతుకమ్మకు మన పండుగల లో ప్రత్యేక స్థానం ఉందని యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ రాథోడ్ అన్నారు. మండల పరిధిలోని ధారారం గ్రామంలో శుక్రవారం రాత్రి యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ రాథోడ్ ఆధ్వర్యంలో మహిళలకు ప్రాధాన్యత కలిగిన బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ఆడపడుచుల ఔన్నత్యానికి ప్రతిక బతుకమ్మ పండుగని అన్నారు. పూలను దేవతగా పూజించి ప్రకృతిని ప్రేమించే ఏకైక పండుగ బతుకమ్మ అని అన్నారు.మన వారసత్వ పండుగైన బతుకమ్మ పండగను భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. చెడు మీద విజయానికి సూచిక దసరా పండగ అని అన్నారు. బతుకమ్మ ఉత్సవాలు పూల పండుగ ప్రాధాన్యతను చాటాయి. ప్రకృతిలో లభించే తీరొక్క పూలను సేకరించి అందంగా పేర్చి అలంకరించి న బతుకమ్మలు కనువిందు చేయగా మహిళలు, యువతులు ఆనందంతో బతుకమ్మ పాటలకు లయ బద్ధంగా నృత్యాలు చేస్తూ ఆనందోత్సవాలను వ్యక్తం చేస్తూ గౌరమ్మను పూజిస్తూ పరవశించారు.బతుకమ్మ ఉత్సవాల్లో మొదటి బహుమతిగా ప్రేమలత, పూజితలకు 3వేల రూపాయలు, రెండవ బహుమతి గా మల్లీశ్వరికి రు. 2500 మూడవ బహుమతి గా మధులత 2 వేల రూపాయలు నాలుగో బహుమతిగా ప్రత్యూష రు. 1500 ఐదో బహుమతి గా మీనాక్షి,రేణుకలకు ఒక వెయ్యి రూపాయలు, బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి 500 రూపాయలు ప్రోత్సాహక బహుమ తులను యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ రాథోడ్ అందజేశారు.

## రామ్ రెడ్డి పల్లి లోవైభవంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** దేవి శరన్నవ రాత్రి ఉత్సవాలు తెలకపల్లిమండల పరిధిలోనిరామ్ రెడ్డి పల్లి గ్రామంలో ప్రత్యేకంగా పూజలు ఏర్పాటు చేసిన మండపాలలో కొలువైన దుర్గా మాతను సాంప్ర దాయ రీతిలో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తు న్నారు. మండల పరిధిలోని రామ్ రెడ్డి పల్లి గ్రామంలో దుర్గామాత కమిటీ సభ్యులు రామ్ రెడ్డి పల్లి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలో దుర్గా మాత నవరాత్రి ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నారు శనివారము పదవరోజు అమ్మ వారు శ్రీ రాజరాజేశ్వరి దేవి అవతారంలో భక్తు లు దర్శనం చేసుకుంటున్నారు. భక్తులు పూజా ఈ కార్యక్రమంలో మామిడాల మధుసూదన్ రెడ్డి మామిడాల లవణ్యదంపతులు పూజలు నిర్వహించారు అనంతరం అన్నదాన కార్యక్రమ నికి తమ వంతు సహకారం 26480 రూపాయలు చేపట్టారుఈ సందర్భంగా మహిళలు బతుకమ్మ సంబరాలు భక్తి శ్రద్ధలతో సామూహికంగా కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం నైవేద్యాలను అమ్మవారికి సమర్పించి మొక్కులు తీర్చు కున్నారు.ఈ కార్యక్రమంలో అర్చకులు శ్రీకాంత్ శర్మ నిర్వాహకులు గ్రామ పెద్దలు దుర్గామాత కమిటీ సభ్యులు రామ్ రెడ్డి పల్లి లోపాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు



**వంగూరు మేజర్ న్యూస్ :** మండలంలో దసరా పండుగ సందర్భంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో భక్తులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో శ్రీ గెలవలాంబ మాత యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీ గెల్వలాంబ మాత ఆలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మంటపంలో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కొలువుదీరిన దుర్గామాతను సంప్రదాయ రీతిలో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. దీంతోపాటు మండల కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ కాలనీలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలనునిర్వహించారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతినిత్యం తొమ్మిది అవతారాలలో భక్తులు దుర్గాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఇందులో భాగంగా శనివారం రోజు శ్రీ రాజరాజేశ్వరి దేవి అవతారంలో భక్తులు దర్శనం చేసుకుని పూజ నిర్వహించారు. ఆదివారం అమ్మవారి లడ్డూలను నిర్వాహకులు వేలం నిర్వహించగా భక్తులు ఆసక్తితో దక్కించుకున్నారు. అనంతరం అమ్మవారి నిమజ్జనా కార్యక్రమాన్ని నిర్వహించారు.

## పండుగలు సంతోషాన్నిస్తాయి డీఎస్పీ



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** పండగలనేవి అందరికీ సంతోషాన్ని, ఎంతో ఉత్సాహాన్ని ఇస్తాయని డిఎస్పి ఎన్ లింగయ్య తెలిపారు. నారాయణపేట జిల్లా కేంద్రంలోని విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో బారంబావి దగ్గర ఏర్పాటుచేసిన రావణాసుర దహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డిఎస్పి లింగయ్య మాట్లాడుతూ... ప్రజలంతా మతసామరస్యాన్ని చాటుతూ తమ పండుగలు శాంతియుతంగా, ఉత్సాహంగా జరుపుకోవాలని తెలిపారు. అలాగే గణపతి ఉత్సవాలు, దసరా దేవి నవరాత్రి ఉత్సవాలకు పోలీస్ శాఖ తరపున పూర్తి స్థాయి బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. చట్ట ప్రకారం ప్రజలందరూ నడుచుకోవాలని, చట్టానికి ఎవరైనా వ్యతిరేకంగా ఉంటే వారిపై కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని తెలిపారు. ఈ చట్టాలనేవి మనం ఏర్పాటు చేసుకున్న చట్టాలని దానికి అందరూ లోబడి ఉండాలని తెలిపారు. ప్రజలంతా శాంతియుతంగా సామరస్యంగా తమ పండుగలు జరుపుకొవాలని అందుకు సహకరించిన ఉత్సవ కమిటీ సభ్యులకు ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, బీజేపీ నాయకులు, మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ సాయిబాబా కు ఘనంగా నివాళులర్పించిన ప్రజా సంఘాలు



**మక్తల్ మేజర్ న్యూస్ :** గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఢిల్లీ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్ సాయిబాబా పది రోజులుగా హైదరాబాద్ నిమ్స్ లో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఈ సందర్భంగా పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఢిల్లీ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్ సాయిబాబా కు ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ తూర్పుగోదావరి జిల్లా అమలాపురంలో మాజీ ప్రొఫెసర్ సాయిబాబా జన్మించినట్లు తెలిపారు. పోలియో కారణంగా ఐదేళ్ల వయసు నుంచి వీల్ చైర్ కు పరిమితమయ్యారని తెలిపారు. ఏ.ఐ.పిఆర్.ఎఫ్ కన్వీనర్ గా ఉంటూనే, తెలంగాణ ఉద్యమం న్యాయ బద్ధమైనదని ఉద్యమాన్ని బలపరిచిన వ్యక్తి ప్రొఫెసర్ జి.యన్ సాయిబాబా అన్నారు. ఢిల్లీ యూనివర్సిటీలో ప్రొఫెసర్ గా ఉంటూనే మెరుగైన సమాజం కోసం ప్రజాస్వామ్యతమైన భవిష్యత్తు కోసం, సమ సమాజాన్ని కలలుగన్నాడు. ఆదివాసుల మీద, దళితుల మీద, పేదల మీద, జరుగుతున్న దోపిడీని అణచివేతని వ్యతిరేకించారు. అని ప్రజా సంఘాల నాయకులు అన్నారు.ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్యచంద్ర, కే ఎన్ పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పృథ్వీరాజ్, ఐఎఫ్టియు నాయకులు ఏ.జి బుట్టో, డిటిఎఫ్ అధ్యక్షులు పరంధాములు, కేన్పీఎస్ నాయకులు డి చంద్రశేఖర్, అంబేద్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షులు పోలప్ప, అడ్వకేట్ దత్తాత్రేయ, డ కే ఎన్ పి ఎస్ నాయకులు లింగన్న, కొలిమి రాములు, విజయ్ కుమార్, ఉజ్జల్లి నారాయణ, టీవీవి రాష్ట్ర మాజీ అధ్యక్షులు మద్దిలేటి, టి వి వి జిల్లా మాజీ బండారి వెంకటేష్, డిటిఎఫ్ నాయకులు హైమావతి, మౌనిక, వై చంద్రశేఖర్, సిఐటీయు నాయకులు కృష్ణ, అంబేద్కర్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి బండారి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



## వనపర్తి సంస్థానాదీషులకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన మాజీమంత్రి.



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** రాజ కృష్ణదేవరావు ఆయన కుమారుడు ఆరుద్రారావ్‌ను మాజీ మంత్రివర్యులు నిరంజన్ రెడ్డి వారి స్వగృహానికి వెళ్లి విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. నిరంజన్ రెడ్డి కి రాజు కు శుభాకాంక్షలు తెలుపుతూ సాదరంగా ఆహ్వానించి పలు అంశాలపై చర్చించారు. నిరంజన్ రెడ్డి వెంట జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్,ఈనాడు ఖయ్యాం,సోషల్ మీడియా కన్వీనర్ సునీల్ వాల్మీకి ఉన్నారు.

## నవరాత్రుల ఉత్సవాలలో ప్రత్యేక పూజలు అలరించిన మహిళలు...యువకులు



**మదనాపురం మేజర్ న్యూస్ :** నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా మదనాపురం మండలంలోని అజ్జకోలు గ్రామంలో యువకులు ఏర్పాటు చేసిన దుర్గ మాత విగ్రహానికి అత్యంత వైభవంగా ప్రజలు భక్తి శ్రద్ధలతో మొక్కులు తీర్చుకున్నారు.నైవేద్యంతో కూడిన ప్రసాదాలను పంచుతూ బొడ్డెమ్మలు,నృత్యాలతో అలరించారు.చివరి రోజు విగ్రహాన్ని ఊరేగింపు చేస్తూ భక్తి పాటలు పాడుతూ దగ్గరలోని డ్యాం నీటిలో విగ్రహాన్ని నిమజ్జనం చేశారు. ప్రతి ఏటా సమిష్టిగా ఉంటూ వేడుకలను ఘనంగా చేపడుతున్న యువతను అందరూ అభినందించారు. కార్యక్రమంలో పెద్దలు, మహిళలు, యువకులు, చిన్నారులు పాల్గొన్నారు.

## కొన్నూరు లో పండగపూట విషాదం

### గొంతులో మాంసం ముక్క ఇరుక్కొని శ్వాస ఆడక వ్యక్తి మృతి



**మదనాపురం మేజర్ న్యూస్ :** మదనాపురం మండలం కొన్నూరు గ్రామం లో పండగ పూట విషాదచాయాలు అమలుకున్నాయి. కొన్నూరు గ్రామానికి చెందిన కాకివెంకటన్న ఉదయం ఇంట్లో అన్నం తింటున్నసమయంలో గొంతులో మాంసం ముక్క ఇరుక్కొని శ్వాస ఆడక కుప్పకూలిపోయాడు. వెంటనే కుటుంబసభ్యులు హాస్పిటల్ కు తీసుకొని పోయారు డాక్టర్ లు చూసి మృతి చెందాడని నిర్ధారించారు. దీనితో పండగపూట గ్రామంలో విషాద ఛాయలు అములుకున్నాయి.

## శమీ పూజలో పాల్గొన్న మాజీ జెడ్పిటిసి,యంపీపీ



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** నవాబుపేట్ మండల పరిధిలో గల లింగంపల్లి గ్రామంలో విజయదశమి సందర్భంగా శమీపూజ కార్యక్రమంలో పాల్గొన్న,నవాబుపేట్ మండల తాజామాజీ జడ్పీటీసీ ముత్యాల రవీందర్ రెడ్డి,నవాబుపేట్ మండల మాజీ యం.పి.పి.శ్రీనివాస్,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఒకరికి ఒకరు'శమీ శమయతే పాపం'శమీశత్రు వినాశనం'అర్జునస్య ధనుర్ధారీ'రామస్య ప్రియదర్శినీ'అని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ విజేతకు ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి రూ : 15 వేల బహుమతి



**పెద్దమందడి మేజర్ న్యూస్ :** పెద్దమందడి మండల పరిధిలోని పామిరెడ్డిపల్లి గ్రామంలో ఈనెల 10 వ తేదీన ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందిన కావలి అశోక్ శ్రీపురం చందుల జ్ఞాపకార్థంగా క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించారు .. ఈ పోటీల లో 14 క్రికెట్ జట్లు పాల్గొనగా ఆదివారం క్రికెట్ టోర్నమెంట్ ముగిసింది ఈ టోర్నమెంట్లో ప్రధమ విజేతగా పామిరెడ్డిపల్లి ప్రీమియర్ లీగ్ గెలుపొందగా.. ద్వితీయ విజేతగా పామిరెడ్డిపల్లి బజరంగ్ బలి జట్లు గెలుపొందాయి ప్రధమ విజేతగా గెలు పొందిన పామిరెడ్డిపల్లి ప్రీమియర్ లీగ్ జట్టుకు ఎమ్మెల్యే మెగా రెడ్డి 15 వేల రూపాయల నగదును బహుమతిగా అందజేశారు. అలాగే ద్వితీయ విజేత బజరంగ్ బలి జట్టుకు రూ : 7500 నగదు ను గ్రామానికి చెందిన నాయకులు యువకులు గెలుపొందిన జట్లకు నగదు తో పాటు షీల్డు అందజేశారు.

## వనపర్తి లో ఘనంగా విజయదశమి వేడుకలు...

- రాజవంశీయులు కృష్ణదేవ రావుతో కలిసి జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే
- పట్టణ ప్రజలతో కలిసి ర్యాలీగా వెళ్లిన నాయకులు..
- నియోజకవర్గ ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మెగా రెడ్డి...
- కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులతో సందడిగా మారిన తిరుమల హిల్స్ లోని ఎమ్మెల్యే నివాసం..



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కేంద్రంలో శనివారం విజయదశమి వేడుకలు ఘనంగా జరిగాయి. రాజుల కాలంనాటి నుండి ఆనవాయితీగా వస్తున్న విజయదశమి ఉత్సవాలను స్థానిక ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి రాజవంశీయులు శ్రీకృష్ణదేవరావు ను ఆయన తనయుడు ఆరుద్ర రావు తో కలిసి జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు చేసి విజయదశమి ఉత్సవాలను ప్రారంభించారు. అంతకు ముందు వనపర్తి పాలిటెక్నిక్ కళాశాల సమీపంలోనిశ్రీ కృష్ణదేవరావు నివాసానికి వెళ్లిన ఎమ్మెల్యే మెగా రెడ్డి శ్రీకృష్ణదేవరావు అయినా తనయుడు ఆరుద్ర రావు కు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. అక్కడి నుండి నేరుగా వనపర్తి రాజీవ్ చౌక్ మీదుగా గాంధీ చౌక్ నల్లచెరువు కట్టమీదికి చేరుకొని శ్రీకృష్ణదేవరావు ఎమ్మెల్యే మెగా రెడ్డి అక్కడ ఏర్పాటుచేసిన జమ్మిచెట్టుకు ప్రత్యేక పూజలు చేశారు అనంతరం జమ్మి ఆకును బంగారంగా స్వీకరిస్తూ ఒకరికి మరొకరు జమ్మి ఆకును ఇచ్చిపుచ్చుకొని విజయదశమి శుభాకాంక్షలు తెలుపుకున్నారు ఎమ్మెల్యే నివాసమైన తిరుమల హిల్స్ లో విజయదశమి వేడుకలు ఘనంగా జరిగాయి నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి వందలాదిగా తరలివచ్చిన కార్యకర్తలు అభిమానులతో తిరుమల హిల్స్ లో ఎమ్మెల్యే నివాసం సందడిగా మారింది ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులు ప్రజాప్రతినిధులు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ తదితరులు ఉన్నారు.

## నేడు పేటలో ఆర్ఎస్ఎస్ శత వసంతాల సంబరాలు..!!



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలో నేడు రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (అర్ ఎస్ ఎస్)శత వసంతాల సంబరాలు నిర్వహిస్తున్నట్లు నగర కార్యవాహ మరాఠీ వెంకట్ రాములు తెలిపారు. హిందువుల్లో జాగృతం తెచ్చి దేశ భక్తిని పెంపొందించేలా పని చేస్తూ సంఘ్ వంద ఏళ్లుగా కృషి చేస్తున్నదని అన్నారు. అందులో ఎన్నో విజయాలు సాధించిందన్నారు. ఈ తరుణంలో శత వసంతాల సంబరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పట్టణంలో అని పళ్ల ఆంజనేయ స్వామి ఆలయం నుంచి సాయంత్రం 4 గంటలకు స్వయం సేవకులు పూర్తి గణవేష్ తో పథా సంచలం ఉంటుందని తెలిపారు. సాయంత్రం శ్రీ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో సభ ఉంటుందని అన్నారు. ఈ సభకు ముఖ్య అతిథిగా డాక్టర్ వై.మల్లికార్జున్, ముఖ్య వక్తగా సంఘ్ తెలంగాణ ప్రాంత ప్రచారం లింగం శ్రీధర్ జీ పాల్గొంటారని ఈ సంబరాల్లో హిందూ బంధువులందరు పాల్గొనాలని కోరారు.

## ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు అభినందించిన ఎస్ఎఫ్ఐ -టిఎస్ యుటిఎఫ్



**నారాయణపేట మేజర్ న్యూస్:** ప్రభుత్వ ఉద్యోగులు సాధించిన అభ్యర్థులకు ఎస్ఎఫ్ఐ టిఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో శనివారం వారం రోజు కోటకొండ గ్రామములో అభినందన సభ నిర్వహించారు. ఈ సభకు టిఎస్ యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం నాయకులు వి భాస్కర్ ,వరంగల్ చంద్రశేఖర్ సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి బాల్ రామ్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. విజయం వెనకాల ఎంతో కఠోర శ్రమ ఉండడం వాళ్లనే అది సాధ్యమవుతుందని అన్నారు చదువు మనిషిని జ్ఞానవంతుణ్ణి చేస్తుందని అన్నారు. పుత్రోత్సాహం పుత్రుడు పుట్టినపుడే కాదని పుత్రుడు ఒక ప్రయోజకుడుగా అవతరించినప్పుడే తల్లిదండ్రులకు నిజమైన పుత్రోత్సాహం కలుగుతుందని అన్నారు. తల్లిదండ్రులకు గ్రామానికి తన పుట్టిన నేలకు తన విజయంతో పేరు ప్రఖ్యాతులు తీసుకురావడం గొప్ప విషయమని అన్నారు . కొంతమంది యువకులను మనం సమాజంలో చూస్తున్నామని ఎన్నో చెడు వ్యసనాలకు బానిసమారి తల్లిదండ్రులకు భారంగా సమాజానికి చీడపురుగులా తయారవుతున్న దుస్థితి మనం చూస్తున్నామని అన్నారు . ఉపాధ్యాయ, పోలీస్ కానిస్టేబుల్ , ఆర్మీ ,మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ తదితర ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు శాలువాలు కప్పి స్వీటు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఉద్యోగులు సాధించిన వారిని సమాజంలో ఆదర్శంగా తీసుకొని పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు ఇష్టంతో చదవాలన్నారు. విశ్రాంతి ఉపాధ్యాయులు యంగల్ మార్కండేయులు మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు గుండెగారి నరేష్ మాట్లాడుతూ జీవితంలో మనిషి విజయం సాధించాలంటే లక్ష్యానికి అనుగుణంగా సరైన ప్రణాళికతో కృషి చేయాలని అన్నారు. ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు అభినందనలు తెలిపారు. ఉద్యోగంతో పాటు సమాజ అభివృద్ధి కోసం తమ వంతుగా కృషి ఉండాలని కోరారు. యుటిఎఫ్ జిల్లా నాయకులు భీమయ్య,బి కాశప్ప మాట్లాడుతూ చదువు అనేది ఇది నిరంతర ప్రక్రియ అని ఉద్యోగం వచ్చిన తర్వాత చదువుని నిర్లక్ష్యం చేయొద్దని కోరారు. సిపిఎం కోటకొండ గ్రామ కార్యదర్శి గుండెగారి దస్తప్ప, వికలాంగుల హక్కుల వేదిక జిల్లా అధ్యక్షులు కె.కాశప్ప వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బాలప్ప మాట్లాడుతూ విద్యతో పాటు వినయం కూడా ఎంతో ముఖ్యమైందని తెలిపారు. ఎస్ ఎఫ్ ఐ మాజీ నాయకులు దస్తగిరి ప్రభాకర్ మాట్లాడుతూ ఎంతో బాధ్యతతో ఉద్యోగ బాధ్యతలు నెరవేర్చాలని అదేవిధంగా మన మీద ఆధారపడి ఉన్న తల్లిదండ్రులను కుటుంబ సభ్యులను మరవద్దన్నారు కోటకొండ మరియు పరిసర గ్రామాలలో వివిధ ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు ఘనంగా సన్మానించడంతో పాటు సమాజంలో మీలాంటి వారిని ఆదర్శంగా తీసుకొని నిరుద్యోగ యువత చదువుకోవాలని ఉద్దేశంతోనే ఈ కార్యక్రమా నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం వివిధ ఉద్యోగుల సాధించిన అభ్యర్థులు అనిత, శీలం మోహన్, రాఘవులు, చంద్రశేఖర్ రెడ్డి, ఎం భాస్కర్, శ్రీకాంత్, బి శ్రీధర్, అజయ్, అభిలాష్ గౌడ్ ఎం ఆంజనేయులు లకు ఎస్ ఎఫ్ఐ టి ఎస్ యుటి ఎఫ్ మరియు వివిధ ప్రజాసంఘాల నాయకులు అభినందనలు తెలిపారు. ఈ సభకు ఎస్ఎఫ్ఐ నాయకులు యాదగిరి అద్యక్షత వహించగా సీపీఎం నాయకులు అంగడెల్లి బాలకృష్ణ, సీత సుదర్శన్ బాయి గుంతల కాశప్ప ఎస్ ఎఫ్ ఐ నాయకులు భాను పాల్గొన్నారు.

## దుర్గమ్మ ఆశీస్సులు వనపర్తి నియోజకవర్గ ప్రజలందరి పై సంపూర్ణంగా ఉండాలి..

- ప్రజలందరూ సుఖశాంతులు ఆరోగ్యం అష్టైశ్వర్యాలతో ముందుకు సాగాలి...
- శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో సతీ సమేతంగా పూజలు చేసిన ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి దంపతులు..



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** విజయదశమి అంటేనే చెడుపై మంచి విజయం సాధించడం.. దుర్గామాత ఆశీస్సుల తో వనపర్తి నియోజకవర్గ ప్రజలందరూ కూడా అన్ని రంగాల్లో విజయం వైపు అడుగులు వేయాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పిలుపునిచ్చారు. దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా శనివారం రాత్రి విజయదశమి వేడుకలను వనపర్తి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి సతిమణి తూడి శారదతో కలిసి సమేతంగా శమీ వృక్షానికి ప్రత్యేక పూజలు చేశారు . ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యే దంపతులకు ఆలయ పురోహితులు అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు ఎమ్మెల్యే దంపతులతో అర్చకులు ప్రత్యేక పూజలు చేయించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విజయదశమి అందరి జీవితాల్లో విజయాన్ని అందించి. వెలుగులు నింపాలని ప్రజలందరూ సుఖశాంతులు .ఆరోగ్యం అష్టైశ్వర్యాలతో ముందుకు సాగాలని ప్రత్యేక పూజల్లో భాగంగా అమ్మవారి వేడుకున్నట్లు తెలిపారు కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ అలేఖ్య మాజీ కౌన్సిలర్ ఉంగ్లం తిరుమల్

## బలీదుపల్లి లో ఎస్సై తారక యాదవ్. స్కూల్ అసిస్టెంట్ బల్ రెడ్డి ని సన్మానించిన బి పీ ఎల్ ఫౌండేషన్ సభ్యులు



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనపర్తి నియోజకవర్గం బలీదుపల్లి గ్రామానికి చెందిన కొంతమంది యువకులు ఐదు నెల క్రితం బిపిఎల్ ఫౌండేషన్ ఏర్పాటు చేశారు ఈ ఫౌండేషన్ గ్రామంలోని నిరుపేద విద్యార్థులకు చదువు విషయంలో గాని ఆర్థిక పరిస్థితి లేని ఆడపిల్లల పెళ్లిళ్లకు నిరుపేద కుటుంబాలకు. పేదల దాహన సంస్కరణలకు దారిద్ర రేఖకు దిగువన ఉన్నటువంటి మంచి కార్యక్రమాలు చేయడం కొరకు దీనిని ఏర్పాటు చేయడం జరిగింది, అందులో భాగంగా సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా ఉద్యోగం సాధించి ట్రైనింగ్ పిరియడ్ పూర్తిచేసుకుని ఉద్యోగంలో చేరిన సందర్భంగా తారక యాదవ్ ను . ఇటీవల డీఎస్సీ లో స్కూల్ అసిస్టెంట్ గా ఎంపికైన కోట్ల బాల్ రెడ్డి ని దసరా పండుగ సందర్భంగా దేవాలయం ఆవరణలో వారి ఇరువురిని గ్రామ పెద్దలు ఫౌండేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు.

## దసరా వేడుకల్లో మంత్రి శ్రీనివాస్



**అమరచింత, మేజర్ న్యూస్:** బిజెపి పంజాబ్, చండీఘడ్ రాష్ట్రాల ఆర్గనైజింగ్ సెక్రెటరీ మంత్రి శ్రీనివాస్ అమరచింత మున్సిపాలిటీలో శనివారం జరిగిన దసరా ఉత్సవాల వేడుకలలో పాల్గొని ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అమరచింత మున్సిపాలిటీ పట్టణానికి చెందిన మంత్రి శ్రీనివాస్ తోటి మిత్రులతో, పెద్దలతో కలిసి పట్టణంలోని దశమి కట్ట దగ్గర జరిగిన శమీ పూజలలో పాల్గొని దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేనేత పారిశ్రామికవేత మహంకాల శ్రీనివాసులు, బిజెపి పట్టణ అధ్యక్షులు క్యామ భాస్కర్, బిజెపి నాయకులు మేర్వ రాజు, అశోక్ కుమార్, నాగరాజు, పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

### దుర్గామాత నిమ్మజ్జనాని కి పూజలు నిర్వహించిన మాజీ మంత్రి



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** యుకో బ్యాంక్ యువత ఆధ్వర్యములో హనుమాన్ టేకిడి నందు ప్రతిష్టించిన దుర్గామాతను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అత్యంత భక్తిశ్రద్ధతో నవరాత్రులు నిర్వహించిన నిర్వాహకులు అంతే భక్తిశ్రద్ధలతో నిమజ్జనం పూర్తి చేయాలని కోరారు. పట్టణ పార్టీ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్. కౌన్సిలర్ బండారు కృష్ణ ను. అభినందించారు. నిర్వాహకులు నిరంజన్ రెడ్డి కి ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. ఈ కార్యక్రమంలో నంది మల్ల అశోక్ డాక్టర్.డ్యానియల్ , యూకో బ్యాంక్ యువత మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### నిరంజన్ రెడ్డి చేతుల మీదుగా ఉచిత కుట్టుమిషన్స్ పంపిణీ.



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** దసరా పండుగ సందర్భంగా స్వర్ణకారుల సంఘం అధ్యక్షులు గన్నోజు, మోహన్, బులియన్ మర్చంట్ అధ్యక్షులు అనిల్, ప్రసాద్ చారీల ఆధ్వర్యములో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పేద మహిళలకు ఉచిత కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ తమ సంపాదనలో కొంత భాగం పేదలకు,అభాగ్యులకు సేవా కార్యక్రమాలకు ఇవ్వడం వల్ల ఆత్మ సంతృప్తి కలుగుతుందని అది చాల మందికి స్ఫూర్తినిచ్చే విధంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్ కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఘనంగా దసరా పండుగ వేడుకలు



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలంలో శనివారం రోజు దసరా పండుగ వేడుకలను సాంప్రదాయ బద్ధంగా ఘనంగా ప్రజలు జరుపుకున్నారు ఆయా గ్రామాల్లో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ను ఘనంగా జరుపుకున్నారు అమ్మవారికి తొమ్మిది రోజులు పూజలు గావించారు చివరి రాజు అమ్మవారు ఊరేగింపుగా వెళ్లి నిమజ్జనం చేశారు అనంతరం సాయంత్రం జమ్మికి వెళ్లి పూజలు చేసి జమ్మిని పంచుకొని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు వేరే ప్రాంతాల్లో పనిచేస్తూ దసరా పండగ వేడుకలకు గ్రామాలకు వచ్చి పండుగను జరుపుకున్నారు మండల కేంద్రంలోని శ్రీ చెన్నకేశవ ఆలయం దగ్గర నవరాత్రి ఉత్సవాలు నిర్వహించారు చివరి రోజు అమ్మవారు ఊరేగింపు చేశారు మహిళలు పెద్ద మొత్తంలో పాల్గొని బొడ్డెమ్మలు వేస్తూ టపాకాయలు కాల్చి ఊరేగింపుతో నిమజ్జనం చేశారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మిడ్జిల్ లో ఘన స్వాగతం



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి పదవి బాధ్యతలు స్వీకరించిన అనంతరం దసరా సందర్భంగా శనివారం రోజు మొట్టమొదటిసారిగా తన సొంత గ్రామమైన కొండారెడ్డిపల్లి చేరుకున్నారు. అక్కడ ఉన్న వారందరిని కలిసి అభివృద్ధి కార్యక్రమం లో పాల్గొని స్థానిక అభివృద్ధి కార్యక్రమాలు పాల్గొని విజయదశమి సందర్భంగా జమ్మి చెట్టుకు పూజలు నిర్వహించారు. అలాగే అందరికీ దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అక్కడి నుంచి నేరుగా రోడ్ మార్గం లో మిడ్జిల్ మీదుగా కొడంగల్ కి వెళ్తున్న సందర్భంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు స్వాగతం పలికారు. తనకు రాజకీయ బలమిచ్చిన మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు, అభిమానులకు ముఖ్యమంత్రి అభివాదం తెలుపుతూ.... అందరికీ దసరా శుభాకాంక్షలు తెలిపారు. నేరుగా జడ్చర్ల మీదుగా కొడంగల్ కు బయలుదేరారు. ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా మిడ్జిల్ మండలం లో అగవల్సిన ప్రోటోకాల్ లేకున్నా తనకు రాజకీయంగా గమనించిన మండల కేంద్రంలో ఆది అభిమానులకు కరచాలనం చేయడం, అభిమానం చేయడం పట్ల మండల ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కి స్వాగతం పలికిన వారిలో మార్కెట్ కమిటీ చైర్మన్ జ్యోతి అల్వాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ గౌస్, సంపత్ కుమార్, వెంకటయ్య, జహంగీర్, రాము గౌడ్, కృష్ణ హరి గౌడ్, శివ గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక దసరా పండుగ.

- అవకాశం వచ్చింది.శక్తికి మించి అభివృద్ధి చేసాను.
- భాగ్యనగర్ పోస్టు పుస్తకావిష్కరణ సభలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి.




**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** రాఘవరెడ్డి ఎడిటర్ గా రూపొందించిన భాగ్యనగర్ పోస్టు పుస్తకావిష్కరణను తన జన్మదినం దసరా పండుగ సందర్భంగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి కవులు, కళాకారులు, సాహితీవేత్తలు, ప్రజాప్రతినిదుల సమక్షంలో వారి స్వగృహం నందు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై అభిమానంపై పండుగ ఉన్న ఎడిటర్ అందరూ కార్యక్రమం దిగ్విజయం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక దసరా పండుగ అని దసరా పండుగ నాకు అత్యంత ప్రీతికరం ఎందుకంటే నా జన్మదినం దసరా పండుగ సమయములో రావడం యాదృచ్ఛికం అని అన్నారు. నాకు కీర్తి ప్రతిష్టల మీద ఆసక్తి లేదని శక్తిమేరకు చేసే ప్రతి పని చిత్తశుద్ధితో చేస్తానని అన్నారు. ప్రజల జీవితాలలో మార్పు కోసం కృషి చేయడం నా అభిమతం అని అన్నారు. ఈ సందర్భంగా రాజరామేశ్వర్ రావు గూరించి మాట్లాడుతూ వనపర్తి రాజు అయిన ఆఫ్రికా అంబాసిడర్ ,ఎం.పి అయిన నా విగ్రహాలు ఎక్కడ పెట్టొద్దని తన వీలునామలో రాసారని జీవితములో అవకాశం వచ్చింది పని చేసానని ఆయన గుర్తు చేశారు. జీవితములో వచ్చిన అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్ర్యమంలో ఎం.వి.రాఘవరెడ్డి,కోట్ల.వేంకటేశ్వర రెడ్డి,ఏ. కాశన్న,సి.కిరణ్ కుమార్,భాస్కర్ రావు,బలరాం సార్,వనపట్ల.సుబ్బయ్య,నారాయణ్ రెడ్డి,గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్,పి.రమేష్ గౌడ్, నందిమల్ల.అశోక్,గంధం.పరంజ్యోతి,కౌన్సిలర్స్ నాగన్న యాదవ్, కంచె.రవి,నాగన్న యాదవ్, ఉంగ్లమ్. తిరుమల్,గులాం ఖాదర్ ఖాన్, జోహేబ్ హుస్సేన్, ఇమ్రాన్, జహంగీర్, మాణిక్యం, కృష్ణవేణి, స్టార్.రహీమ్, సూర్యవంశపు. గిరి,హేమంత్ ముదిరాజ్ తదితరులు. నందిమల్ల. అశోక్ జిల్లా మీడియా కన్వీనర్ పాల్గొన్నారు.

## నాగపూర్ గ్రామం లో వైభావంగా దుర్గమాత నిమజ్జనం,

- వేలంలో భారీగా ధర పలికిన లడ్డు



**రేవల్లి మేజర్ న్యూస్ :** విజయదశమి సందర్భంగా నాగపూర్ గ్రామంలో శరన్నవరాత్రి పూజలు అందుకుని, భక్తులకు దర్శనమిచ్చిన దుర్గామాత శనివారం రాత్రి సమీప చేరువులో గంగమ్మ ఒడికి చేరి శ్రీ ఆంజనేయ స్వామి పుష్కరిణి ఆవరణలో వైభవంగా దుర్గామాత నిమజ్జనం జరిగింది. గ్రామంలో ప్రతిష్టించిన దుర్గామాతను గ్రామస్తులు, భక్తులు తమ కోలాటాల వేడుకలతో ఊరేగించి నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా నాగపూర్ రచ్చబండలో ప్రతిష్టించిన దుర్గామాత అమ్మవారు విగ్రహం ప్రతి రోజు అత్యంత శోభాయమానంగా భక్తులకు దర్శనమిచ్చింది. నిమజ్జనం కార్యక్రమానికి ముందు భవాని చీరలకు వేలం పాట నిర్వహించగా భక్తులు వేలం లో దక్కించుకున్నారు. అదేవిధంగా లడ్డు ను నాగం రాజాభూపాల్ రెడ్డి 22,000/- వేల రూపాయలు వేలంలో సవాల్ పాడి సొంతం చేసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన దుర్గమాత అసోసియేషన్ అధ్యక్షుడు నాగం మనోహర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు యాలల చందు మాట్లాడుతూ దుర్గామాతను ప్రతిష్టించటానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. తొమ్మిది రోజులు పాటు నిత్యాన్నదానం చేసిన వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని చూసేందుకు గ్రామస్తులు పెద్దఎత్తున తరలివచ్చారు.ఈ కార్యక్రమం లో ఉమ్మడి మండల సింగల్ విండో చైర్మన్ రఘు యాదవ్, గ్రామ నాయకులు నాగం ప్రతాప్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,రాజేష్ రెడ్డి, మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తూడి ఇన్ఫ్రా ఎండి శ్రీనివాసరెడ్డిని కలిసిన అమ్మపల్లి కాంగ్రెస్ నాయకులు



**పెద్దమందడి మేజర్ న్యూస్ :** దసరా పండుగ ను పురస్కరించుకొని ఆదివారం మండల పరిధిలోని అమ్మపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే సొంత గ్రామమైన మంగంపల్లిలో ఎమ్మెల్యే తుడి మెగారెడ్డిని ఆయన సోదరుడు పెద్దమందడి మండల కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త. తుడి ఇన్ఫ్రా మేనేజింగ్ డైరెక్టర్ తూ డి శ్రీనివాసరెడ్డిని కలిసి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు సందర్భంగా గ్రామానికి సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలపై ఎమ్మెల్యే మెగా రెడ్డి ఆయన సోదరుడు తూడి శ్రీనివాసరెడ్డి తో వారు చర్చించారు కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ గౌని వెంకటేశ్వర రెడ్డి. తాజా మాజీ సర్పంచ్ బోయిని రమేష్ యాదవ్ టి ఏం ఆర్ నాయకులు బాలు చంద్రశేఖర్ పృద్వి కుమార్ రెడ్డి ,మాజీ వార్డ్ మెంబర్ యాది కురుమయ్య శ్రీ కుమార్ రెడ్డి భాస్కర్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ పోటీలలో విజేతలకు బహుమతులు అందజేసిన గందే సుమిత్



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** దసరా పండుగ సందర్భంగా స్థానిక చిట్టెం నర్సిరెడ్డి మెమోరియల్ డిగ్రీ కళాశాల గ్రౌండ్ లో నిర్వహించిన బిపియల్ 2 క్రికెట్ పోటీలలో బీసీ కాలనికి చెందిన సిరి జట్టు విజయం సాధించింది. గెలిచిన జట్టుకు గందే సుమిత్ రూ 10000 మరియు బహుమతి అందించారు రెండవ బహుమతి లోకల్ బాయ్స్ జట్టుకు బీపియల్ నిర్వాహకులు రూ 5000 మరియు బహుమతి అందించారు. ఈ సందర్భంగా క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తూ మానసిక ఆరోగ్యన్ని కలిగిస్తాయని గందే సుమిత్ తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో శేఖర్ హనుమంతు, రవి కుమార్ ,అఖిలేశ్వర్ రెడ్డి, మహేష్, వినోద్ , కిరణ్ ,శాంత్ మరియు 5 ,6 వ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు 5000ల ఆర్థిక సహాయం



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** నవాబుపేట్ మండల పరిధిలోని పోమాల్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యువనాయకుడు తాజామాజీ వార్డుమెంబర్ మందుల నరేష్ (33) ఆకస్మిక మరణానికి చింతిస్తూ పొమాల్ మత్స్య పారిశ్రామిక సంఘం సభ్యులు అంతిమ సంస్కారానికి ఆర్థిక సహాయంగా 5000రూపాయలను అందించారు.ఈకార్యక్రమంలో,సంఘం అధ్యక్షుడు కొందూటి నరేష్,ఉపఅధ్యక్షుడు రాములు,ప్రధానకార్యదర్శి యాదయ్య,గ్రామపెద్దలు కావలి ఎల్లప్ప, గుట్టమీద నరసింహులు,మందుల శ్రీశైలం,గొడుగు శ్రీశైలం,బుడ్డోల్ల ఆంజనేయులు,మందుల మహేష్, బుడ్డోల్ల గోపాల్, గుట్టమీద గోపాల్ తదితరులు పాల్గొన్నారు.